నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12

## జోరందుకున్న ప్రచారం

- మ్యానిఫెస్టో అంశాలు వివరిస్తూ ముందుకు..
- బీఆర్ఎస్ నేతలకు అడుగడుగునా బ్రహ్మరథం
- కారు గుర్తుకే ఓటేస్తామని ముక్తకంఠంతో నినాదాలు

లోపలి పేజీల్లో..

- గద్వాల నుంచి పోటీపై తొలగని అనిశ్చితి
- డీకే, జితేందర్ ఎవరికి వారే యమునా తీరే..
- గత ఫలితాలు వస్తాయో.. లేదోనన్న అనుమానం
- బీఆర్ఎస్ దూకుడుకు కమలంలో కల్లోలం



ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కరచాలనం చేస్తున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

## గులాబీ జోష్

- బీఆర్ఎస్‌లోకి నాగం జనార్దన్‌రెడ్డి
- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక
- రాజకీయ చతురతకు మారుపేరు..
- కందనూలులో ఇక కారుదే జోరు
- ఎన్నికల వేళ ప్రగతి ప్రదాత వ్యూహం
- మర్రి గెలుపు ఇక నల్లేరుపై నడకే..

4

మాజీ మంత్రి, సీనియర్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ప్యారాచూట్ నాయకులకు టికెట్లు ఇస్తూ మోసం చేసిన కాంగ్రెస్ విధానాలపై భగ్గుమన్న ఆయన మంగళవారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాజకీయ చతురతకు మారుపేరుగా నిలిచిన సీనియర్ నేత గులాబీ గూటికి చేరడంతో కందనూలులో హ్యాట్రిక్ విజయం ఖాయం కానుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గెలుపు ఇక నల్లేరుపై నడకగా మారనున్నది. నాగంతో కలిసి నడిచేందుకు సిద్ధమని, ఆయన అనుచరులను తన సోదరుల్లా భావిస్తానని ఎమ్మెల్యే మర్రి స్పష్టం చేసిన విషయం విదితమే. నాగం బీఆర్ఎస్‌లో చేరకుండా చివరిదాకా ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నాయకులకు ఈ నిర్ణయం అశనిపాతంలా మారింది. నాగం 'కారు' ఎక్కడంతో కాంగ్రెస్‌లో నిస్తేజం నెలకొనగా.. గులాబీ పార్టీలో జోష్ నెలకొన్నది.

*- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*

బీజేపీకి బీటలు పడుతున్నాయి. మొదటి విడుతలో కొందరికే టికెట్లు కేటాయించగా.. సీట్లు దక్కని వారిలో అసమ్మతి జ్వాల రాజుకున్నది. ఇంకా రెండో విడుత ప్రకటించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్ నెలకొన్నది. అయితే ఎవరన్నా ఇతర పార్టీల అసంతృప్తి నేతలు వస్తారేమోనన్న ఆశతో ఇంకా టికెట్లను ఖరారు చేయడం లేదు. అయితే ఏ ఒక్క నాయకుడు కమలం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఉన్న బీసీ నేతలు సైతం పార్టీ పోకడ నచ్చక ఇతర పార్టీలకు జంప్ అవుతున్నారు. దీనికి తోడు పాలమూరు టికెట్‌ను మాజీ ఎంపీ కొడుక్కి కేటాయించడంతో సీనియర్లు ఖంగుతున్నారు. గద్వాల నుంచి పోటీపై ఇంకా అనిశ్చితి తొలగలేదు. ఇక డీకే అరుణ, జితేందర్‌రెడ్డి తీరు 'ఎవరికి వారే యమునా తీరే'.. అన్న చందంగా తయారైంది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది. గత ఎన్నికల ఫలితాలన్నా వస్తాయో.. లేదోనన్న అయోమయం క్యాడర్‌లో నెలకొన్నది.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కమలం.. కకావికలం



- బీజేపీలో ఇంకా ఖరారుకాని టికెట్లు
- ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్
- ప్యారాచూట్ నేతల కోసం ఎదురుచూపు
- కన్నెత్తి చూడని ఇతర పార్టీల నాయకులు
- కమలం నేతల పోకడ నచ్చక బీసీ నేతల జంప్
- పాలమూరు టికెట్ మాజీ ఎంపీ కొడుకుకు కేటాయించడంతో ఖంగుతున్న సీనియర్లు

వివరాలు 4లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మతి భ్రమించిన రేవంత్‌రెడ్డి

- పేగులు తెగితే మొండి కత్తి ఎలా అవుతుంది..?
- చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- హత్యలు చేసేలా ప్రేరేపిస్తున్న కాంగ్రెస్
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వివరాలు 4లో..

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి మతి భ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం తీరుచూస్తే బాధాకరంగా ఉందన్నారు. మొండి కత్తి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, మొండిది అయితే పేగులు ఎలా తెగుతాయని ప్రశ్నించారు. అరాచకాలు సృష్టిస్తూ గద్దెనెక్కాలనుకోవడం హేయమైన చర్య అన్నారు. పిరికి పందల్లా చిల్లర రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. ప్రజలను రెచ్చగొడుతూ కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు ప్రేరేపిస్తున్నదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీకి లక్షలాది మంది సైన్యం ఉందని, ఎవరూ ఏమీ చేయలేరన్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 31*

## హస్తం పుకార్లను నమ్మొద్దు

- కాంగ్రెస్‌కు అధికారమే రాదు.. గ్యారెంటీలు ఎక్కడివి..?
- కొడంగల్‌లో బీఆర్ఎస్‌దే విజయం
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- నిరంతరం ప్రజా సేవలోనే ఉంటా : ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

4



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి